# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 23- పువ్వులు, పక్షులు మరియ ప్రజలను గూర్చి శ్రద్ధ చూపు యేసు

(JESUS TAKES CARE OF FLOWERS, BIRDS AND PEOPLE)



సమర్పించినవారు



23- పువ్వులు, పక్షులు మరియ ప్రజలను గూర్చి శ్రద్ధ చూపు యేసు

(JESUS TAKES CARE OF FLOWERS, BIRDS AND PEOPLE)

## 23- పువ్వులు, పక్షులు మరియు ప్రజలను గూర్చి శ్రద్ధ చూపు యేసు

(JESUS TAKES CARE OF FLOWERS, BIRDS AND PEOPLE)

*లూకా 12:27-31*

పువ్వులు మరియు పక్షులను యేసు సృజించాడు. ఆయన మనలను కూడా సృజించినాడు. పువ్వులను మరియు పక్షులను చూడుడని యేసు మనతో చెప్పుచున్నాడు. అవి మనకు పాఠములను నేర్పుచున్నవి.

పువ్వులు చాలా శోభతో కూడినవి, కాని వాటి శోభ రాత్రి సమయమువరకు నిలువలేదు, కారణమేమనగా దేవుడు వాటిని ఆ రీతిలో చేసి వాటిపై శ్రద్ధ వహించుచున్నాడు. వాటికి సొగసైన వస్త్రములు అక్కరలేదు. ఎందుకనగా అవి చక్కని వస్త్రములవంటి రంగులతో పూయునట్లు వాటిని ముందుగానే తయారుచేశాడు. అదేవిధముగా పక్షులు కూడా తమ ఆహారమును కొట్లలో కూర్చుకొనుటకు విచారపడవు. కారణము, వాటిని గూర్చి శ్రద్ధ వహించుచున్నాడు. పువ్వులనుగూర్చి మరియు పక్షులను గూర్చి దేవుడు ఏవిధముగా దేవుడు శ్రద్ధ తీసుకొనుచున్నాడో, అదేవిధముగా మన గూర్చి కూడా ఆయన శ్రద్ధ తీసుకొనునని యేసు తన యొక్క స్నేహితులతో చెప్పుచున్నాడు.

ప్రార్థన

ప్రభువా! యేసు నాస్నేహితుడైనట్లుగా నేను కూడా ఇతరులకు మంచి స్నేహితునిగా ఉండుటకు సహాయము దయచేయుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

ఎఫెస్సీ 4:32

“ఒకని యెడల ఒకడు దయగలిగి కరుణా హృదయులై క్రీస్తునందు దేవుడు మిమ్మును క్షమించిన ప్రకారము మీరును ఒకరి నొకరు క్షమించుడి. ”

# బైబిల్ లోని జీవులు

## గొఱ్ఱెపిల్ల



గొఱ్ఱెపిల్లలు వాటంతట అవి ఆహారమును లేదా ఆశ్రయమును గాని ఏర్పరచుకొన లేవు. తల్లి గొఱ్ఱె తన గొఱ్ఱె పిల్లలకు కావలిసిన వాటన్నిటిని కూడా సమకూర్చును. అవి తమ పిల్లలను పోషించుచు వాటిని కాపాడుచుండును. గొఱ్ఱె పిల్ల చేయవలసినదంతా కూడా తన తల్లికి దగ్గరగా ఉండుటయే.

ఇదే విధంగా దేవుడు మనతో కూడా జరిగించుచున్నాడు. ఆయన మనకు ఆహారమును మరియు ఆశ్రయమును సమకూర్చుచున్నాడు, అయితే మనము చేయవలసినదేమనగా యేసు మన రక్షకుడని విశ్వసించి ఆయనను అనుసరించుటయే. సమస్తమైన మంచి ఈవులన్నియు మనము దేవుని యొద్దనుండి పొందుచున్నాము.

## లూకా 12:27-31

27పువ్వులు ఏ విధంగా పెరుగుతున్నాయో గమనిం
చండి. అవి పని చేయవు. దారం వడకవు. నేను
చెప్పేదేమిటంటే ఖరీదైన దుస్తులు వేసుకొనే సొలొ
మోను రాజుకూడా ఏ ఒక్క పువ్వుతో సరితూగలేదు.
28మీలో కొంతకూడా విశ్వాసం లేదు. ఎందుకు? ఈ
రోజు ఉండి, రేపు అగ్నిలో కాలిపోయే గడ్డిని దేవుడు
అంత అందంగా అలంకరించాడు కదా! మరి మిమ్మ
ల్నెంత అందంగా అలంకరిస్తాడో ఆలోచించండి.
29అందువల్ల ఏమి తినాలి, ఏమి త్రాగాలి అని ప్రాకులాడ
కండి. వాటిని గురించి చింతించకండి. 30ప్రపం
చంలోవున్న ప్రతి ఒక్కడూ వాటికోసం ప్రాకులాడు
తాడు. మీ తండ్రికి మీ కేవి అవసరమో తెలుసు.
31ఆయన రాజ్యాన్ని, నీతిని సంపాదించుకోండి.
అప్పుడు దేవుడు మీకు యివి కూడా యిస్తాడు.

Translated by CLCI Bible College - Nidubrolu